హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.157	228	259
సూర్యాపేట	రూ.150	210	240
నల్లగొండ	రూ.160	230	260

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 । కనిష్ఠం 19.4

కూరెళ్ల సేవలకు నా సెల్యూట్



కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయ నూతన భవన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

- రాజ్‌భవనే ఇక్కడికి తరలివచ్చింది
- తెలంగాణలోనే వెల్లంకికి ప్రత్యేక స్థానం
- భావితరాలకు పుస్తకాలు అందించడం కూరెళ్ల గొప్పతనం
- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

యాదాద్రి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి)/రామన్నపేట: రాష్ట్రంలోనే వెల్లంకి గ్రామానికి ప్రత్యేక స్థానం దక్కిందని, గ్రంథాలయాలకు కూరెళ్ల విఠలాచార్య చేస్తున్న సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నానని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని వెల్లంకిలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె ప్రసంగిస్తూ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంతో భావితరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈరోజు చాలా పనుల్లో ఉన్నా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని, మహానుభావుడు ఆచార్య కూరెళ్లని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వెల్లంకి గ్రామానికి రాజ్‌భవనే వచ్చిందని, మన్ కీ బాత్ కార్యక్రమంలో వెల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడంపై ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికీ రోల్ మోడల్‌గా నిలిచారన్నారు. గ్రంథాలయాలకు కూరెళ్ల విఠలాచార్య చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు పుస్తకాలు అందించటంపై వారికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. గవర్నర్ రావడంపై కూరెళ్ల విఠాలాచార్య కవితతో కీర్తించారు. కార్యక్రమానికి సహకరించిన జస్టిస్ లక్ష్మణ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం గవర్నర్‌ను కూరెళ్ల కుటుంబసభ్యులు సన్మానించారు. కూరెళ్ల గ్రంథాలయానికి రూ.10,63,470 మంజూరు చేసిన రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు చెక్కు అందజేశారు. సాయంత్రం 6.55కు వెల్లంకి గ్రామానికి రోడ్డు మార్గంలో వచ్చిన గవర్నర్ రాత్రి 7.30కు రాజ్‌భవన్‌కు బయలుదేరారు.

అందరికీ జ్ఞానం పంచాలన్నదే విఠలాచార్య అభిమతం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్



జ్ఞానాన్ని అందరికీ పంచాలనేదే ఆచార్య డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అభిమతమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ అన్నారు. ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంలోని సాయి సభా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఒక పని చేయాలంటే ఎంత కష్టమో అందరికీ తెలుసని, అలాంటిది గ్రంథాలయాన్ని ప్రారంభించే బృహత్కార్యాన్ని విఠలాచార్య ప్రారంభించి సఫలీకృతులయ్యారన్నారు. కర్త, కర్మ క్రియ అంతా ఆయనేనని కొనియాడారు. గ్రంథాలయాల ఏర్పాటు సమాజానికి కావాలని, 60ఏళ్ల క్రితం పుస్తక ప్రాముఖ్యాన్ని గమనించి గ్రంథాలయాలను ప్రారంభించాలని అనుకున్నారని తెలిపారు. వట్టికోట ఆల్వార్‌స్వామి, స్వామి రామానంద తీర్థ వంటి ప్రముఖులు గ్రంథాలయోద్ధరణకు కృషి చేశారని, వారి బాటలోనే విఠలాచార్య 1984లో వెల్లంకిలో గ్రంథాలయాన్ని ప్రారంభించారని, ఆయనకు పద్మశ్రీ అవార్డు రావడం అందరికీ గర్వకారణమన్నారు.


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్

ఎక్కడకెళ్లినా పల్లెలకు రావాలి: కూరెళ్ల విఠలాచార్య



ఎక్కడికి వెళ్లినా రెండు, మూడు ఏళ్లకైనా ఒకసారి అందరం పల్లెకు రావాలని, పల్లెలో పుట్టినందుకు ఎంతోకొంత పల్లెటూర్లకు సేవ చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. తనకు వచ్చిన అవార్డులు పల్లెటూరికే అంకితమని, తన ఆస్తి గ్రంథాలయమేనని అన్నారు. తనకు మంచి శిష్యులు ఉన్నారని, గ్రంథాలయంలోని పుస్తకాలను సాహితీ మిత్రులు ఇచ్చారన్నారు. ఇదంతా ఒక్కరితోకాదని, అందరూ కలిస్తేనే నెరవేరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రకటించిన రూ.25లక్షలకు మరో రూ.25లక్షలు కలిపి గ్రంథాలయాల అభివృద్ధికి వెచ్చిస్తానని అన్నారు. సినీ గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ తాను పుట్టిన చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయం నిర్మిస్తున్నానని, తన సినీ జీవితంలోని సాహితీ ప్రక్రియకు గ్రంథాలయమే కారణమన్నారు. తన పాటకు మూలం తన ఊరి గ్రంథాలయమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రచయితలు, కవులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్, కలెక్టర్ హనుమంతు కే. జెండగె, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, గ్రంథాలయ అధ్యక్షుడు కూరెళ్ల నర్సింహాచారి, నర్మద, తపతి, సరస్వతి, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, కవులు, రచయితలు పాల్గొన్నారు.

థర్మల్ అభిప్రాయ సేకరణపై ఉత్కంఠ


నల్లగొండ జిల్లా వీర్లపాలెంలోని థర్మల్ పవర్ ప్లాంట్

- నేడు యాదాద్రి పవర్‌ప్లాంటు పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయసేకరణ
- దామరచర్ల సమీపంలోని ఏర్పాట్లు పూర్తి
- గండం గట్టెక్కడంపైనే అధికారయంత్రాంగం దృష్టి
- ఎన్జీటీలో కేసు వేసిన ముంబై, విశాఖకు చెందిన ఎన్జీవోలు
- తప్పని సరైన అభిప్రాయసేకరణ
- ప్లాంటుతో మానవాళి, జీవరాశులకు నష్టమంటున్న పర్యావరణవేత్తలు

నల్లగొండ జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద మంగళవారం నిర్వహించే ప్రజాభిప్రాయసేకరణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఓ వైపు పర్యావరణవేత్తలు, మరోవైపు భూనిర్వాసితులు ఈ వేదికగా పలు సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ వెదజల్లే కాలుష్యంతో పర్యావరణానికి, వన్యప్రాణులకు తీవ్ర ముప్పు ఉంటుందని, దీనికి కేంద్ర పర్యావరణశాఖ అనుమతులను రద్దుచేయాలని కోరుతూ మహారాష్ట్రకు చెందిన కన్జర్వేషన్ యాక్షన్‌ట్రస్ట్, ఏపీకి చెందిన సమత స్వచ్ఛందసంస్థ జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో (ఎన్జీటీ)లో కేసు వేశారు. దీంతో ఎన్జీటీ ఆదేశాలమేరకు అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి ప్రజాభిప్రాయసేకరణకు సిద్ధమయ్యారు. కలెక్టర్ హరిచందన ఇప్పటికే ఒక పర్యాయం పవర్‌ప్లాంట్ వద్దకు వెళ్లి అభిప్రాయసేకరణకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించి సూచనలు చేశారు. మరోవైపు జెన్కో ఇంజనీర్లు ప్లాంట్ వద్దే ఉండి అన్ని పనులు చేయిస్తున్నారు.

అందరికీ ముప్పు అంటున్న స్వచ్ఛంద సంస్థలు

యాదాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్ నిర్మిస్తే పరిసరాల్లోని సుమారు 10కిలోమీటర్ల పరిధిలో వాతావరణం కలుషితమవుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పవర్‌ప్లాంట్ ఏర్పాటులో కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణవేత్తలు, కేంద్రప్రభుత్వం సూచించిన ఆధునిక టెక్నాలజీతో కూడిన వ్యవస్థలను ఇక్కడ ఏర్పాటు చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. థర్మల్‌ప్లాంట్ నుంచి విడుదలయ్యే సల్ఫర్‌డైఆక్సైడ్, కార్బన్‌మోనాక్సైడ్, నైట్రోజన్‌ఆక్సైడ్, సస్పెండెడ్ పర్టిక్యులర్ మ్యాటర్, సీసం, నాన్‌మీథేన్ హైడ్రోకార్బన్ విడుదలవుతాయి. ఇవి గాలిలో కలవడం వల్ల ఆ గాలిని పీల్చేవారికి అస్తమా, శ్వాసకోశ, ఊపిరితిత్తులు, చర్మ, కంటి సమస్యలు, గుండె జబ్బు సైతం వచ్చే అవకాశముంది. అదేవిధంగా బొగ్గుని శుద్ధిచేసిన నీరు కూడా భూగర్భంలో, సమీపంలోని జలవనరుల్లో కలిస్తే జల, వృక్ష, జంతురాశులపై ప్రభావం చూపుతుంది. మహిళల్లో సంతానోత్పత్తి సమస్యలు ఈ కాలుష్యంతో ఏర్పడతాయని శాస్త్రవేత్తలు గతంలో థర్మల్‌ప్లాంట్ వద్ద నిర్వహించిన అధ్యయనాల్లో తేలిందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. మొత్తంగా థర్మల్‌ప్లాంట్ నిర్మాణంతో ఏర్పడే భూ,జల, వాయు, శబ్దకాలుష్యంతో పర్యావరణానికి, జంతుజాలానికి, వృక్షజాలానికి, మానవాళికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారు తేల్చిచెబుతున్నారు. మరోవైపు పవర్‌ప్లాంట్‌కు సమీపంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఉందని, ఈ ప్లాంట్ వెదజల్లే కాలుష్యంతో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లే ప్రమాదమున్నందున దీనినిర్వహణకు అనుమతులు ఇవ్వకూడదని ఎన్జీటీలో ముంబై, ఏపీ రాష్ట్రం విశాఖకు చెందిన రెండు స్వచ్ఛంద సంస్థలు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, జెన్కో విస్తృతస్థాయి ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమయ్యాయి.



స్థానికులు కోరుతోంది ఇదీ..

పర్యావరణ సమస్యలపై అభిప్రాయసేకరణకు ప్రభుత్వం సిద్ధమైతే, ఇదే వేదికగా ఈ ప్లాంట్ శంకుస్థాపన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాకే పనుల నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్లాంట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగమిస్తామని 2015లో శంకుస్థాపన సమయంలో అప్పటి సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారని, ప్లాంట్ నిర్మాణం పూర్తికావొస్తున్న తరుణంలో ఈ హామీని నెరవేర్చాలని భూనిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం తక్షణమే జాబ్‌గ్యారంటీ కార్డులను జెన్కో ఇవ్వాలని ఈ వేదికగా డిమాండ్ చేసేందుకు నిర్వాసితులు సిద్ధమయ్యారు. మరోవైపున భూపరిహారంలోనూ చాలామందికి అన్యాయం జరిగిందని, వాటన్నింటినీ సరిచేసి పరిహారం చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపూర్‌తండా, మోదుగులకుంటతండాలకు చెందిన గిరిజన కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ (పునరావాస, పునర్నిర్మాణ కేంద్రం) సెంటర్లలో ఇంకా మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించలేదని, వీటన్నింటినీ తక్షణం పూర్తిచేయాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలనే డిమాండ్లను అభిప్రాయసేకరణ సందర్భంగా వెలిబుచ్చేందుకు వారు సిద్ధమయ్యారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు

పర్యావరణ నిపుణుల సూచనలమేరకే ముందుకెళ్లాలి



యాదాద్రి పవర్‌ప్లాంట్ నిర్మాణం పర్యావరణ పరంగా అన్ని కోణాల నుంచి సరైనది కాదు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్రంలో ఇంత భారీ బడ్జెట్‌తో ఇంతపెద్ద ప్లాంట్ అవసరమే లేదు. పర్యావరణపరంగా ప్రజలకు జరిగే నష్టాలపై శాస్త్రవేత్తలు వివరిస్తున్న విషయాల్ని ప్రభుత్వం గుర్తించాలి. ఈ ప్లాంట్ నిర్మాణంలోనూ పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిధుల దుర్వినియోగంపైనా, అవినీతిపైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- వేనేపల్లి పాండురంగారావు, మట్టిమనుషుల వేదిక కన్వీనర్

మా భూములకు పరిహారం ఇవ్వాలి



ఈ ప్లాంట్ ఏర్పాటు తొలిదశలలో మాకున్న రెండెకరాల భూమి తీసుకొని పరిహారం ఇచ్చారు. ఆతర్వాత మళ్లీ 2021లో మరో రెండు ఎకరాల భూమిని సైతం వారి పరిధిలోకి తీసుకొని ప్రహరీ కట్టారు. తరాలుగా మేం అటవీభూమిలో సాగుచేసుకుంటున్నాం. మా భూమిలోకి మేం వెళ్లకుండా గోడలు కట్టారు. ఉన్నతాధికారులను ఎన్నిసార్లు కలిసినా ఫలితం లేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా భూములకు పరిహారం ఇవ్వాలి.

- మాలోతు బాలు, నర్సాపురం, భూనిర్వాసితుడు

ఉద్యోగ భద్రతాకార్డులివ్వాలి



ఈ ప్లాంట్‌లో ఎకరం భూమి పోయింది. ప్లాంట్ శంకుస్థాపన సమయంలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఐదేళ్లయినా ఉద్యోగాలు రాలేదు. ఉద్యోగ భద్రతాకార్డులివ్వలేదు. బయటివారు చాలామంది ఉద్యోగులు ఇక్కడికి వస్తున్నారే తప్ప స్థానికులకు, నిర్వాసితులకు మాత్రం ప్లాంట్‌లో ఇంతవరకు ఉద్యోగాలు ఇవ్వలేదు. తక్షణమే ఉద్యోగ భద్రతాకార్డులు ఇవ్వాలి.

- బాలమట్టయ్య, తాళ్లవీరప్పగూడెం

విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తుండాలి

- విద్యార్థులు, తల్లిదండ్రులతో మానసిక నిపుణుల కమిటీ భేటీ
- 'ఇమాంపేట' విద్యార్థులకు 10రోజుల పాటు కౌన్సెలింగ్


విద్యార్థులతో సమావేశమైన మానసిక నిపుణుల కమిటీ సభ్యులు

సూర్యాపేటరూరల్, ఫిబ్రవరి 19: విద్యాబోధనతో పాటు విద్యార్థుల మానసిక ప్రవర్తనను గమనిస్తుండాలని జిల్లా కేంద్ర సమీపంలోని ఇమాంపేట బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు మానసిక నిపుణుల కమిటీ సూచించింది. వారం రోజుల వ్యవధిలో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల బలవన్మరణం నేపథ్యంలో కలెక్టర్ వెంకటరావు సూచన మేరకు సోమవారం మానసిక నిపుణుల కమిటీ పాఠశాలను సందర్శించింది. కమిటీ సభ్యులు సైకాలజిస్టు డాక్టర్ స్రవంతి, అనిల్‌కుమార్, డాక్టర్ ఉమామహేశ్వరి, జ్యోతి పద్మ, పద్మజ, గురుకులాల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఆర్‌సీవో) అరుణకుమారి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత వేర్వేరుగా విద్యార్థుల తో, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమి టీ బృందం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి కౌన్సెలింగ్ చేసి మానసిక స్థైర్యాన్ని పెంపొందించాలన్నారు. తమ ఇబ్బందులను విద్యార్థులు ఉపాధ్యాయులకు వివరించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఒక్కో విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి కౌన్సెలింగ్ చేశారు.

పర్యవేక్షణ కొరవడింది : తల్లిదండ్రులు

తమ పిల్లలపై పర్యవేక్షణ కొరవడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, పలుమార్లు ఈ విషయాన్ని పిల్లలు తమతో మొరపెట్టుకున్నారని కమిటీ సభ్యుల ముందుకు తీసుకువచ్చారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడే కౌన్సెలింగ్ పేరిట ఆర్భాటం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఓ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.36లకు ఇంతకన్నా మంచి భోజనం ఎలా వస్తుందో ఆలోచించాలని అనడం కొసమెరుపు.

గురుకుల విద్యార్థినుల కుటుంబాలను ఆదుకోవాలి

సూర్యాపేట(కలెక్టరేట్): బలవన్మరణాలకు పాల్పడిన ఇమాంపేట గురుకుల పాఠశాల విద్యార్థినుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హస్సేన్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బోడ శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆయా సామాజిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆయా సామాజిక, ప్రజాసంఘాల నాయకులు అఖిల్, నాగేందర్‌నాయక్, దయానంద్, అశోక్, స్టాలిన్, నాగమణి, సమత, రామక్రిష్ణ, వెంకన్న, మల్లేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఆత్మహత్యలపై అనుమానం ఉంది : విద్యార్థి సంఘాలు

విద్యార్థుల ఆత్మహత్యలపై తమకు అనుమానం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఉమ్మడి జిల్లా ఆర్‌సీవో అరుణకుమారి పాఠశాలను పర్యవేక్షణ చేయడం లేదని, విద్యార్థుల సమస్యలపై ఫోన్‌చేస్తే స్పందించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌సీవో వివరణ ఇస్తూ ఉమ్మడి జిల్లాలో ఉన్న 21పాఠశాలలను సందర్శిస్తున్నానని, వారంలో మూడుసార్లు ప్రతీ పాఠశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కారమయ్యేలా చూస్తున్నానన్నారు. 10రోజుల పాటు పాఠశాలలోని విద్యార్థులకు కౌన్సెలింగ్ చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. పాఠశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు మొత్తం 650మంది బాలికలు విద్యనభ్యసిస్తుండగా, తరగతుల వారీగా విద్యార్థులకు కౌన్సెలింగ్ చేస్తున్నారు. సోమవారం 9, 10 తరగతుల విద్యార్థినులకు, మంగళవారం ఇంటర్ విద్యార్థినులతో కమిటీ సభ్యులు మాట్లాడనున్నారు. తొలిరోజు నిర్వహించిన కౌన్సెలింగ్ 40మంది తల్లిదండ్రులు హాజరయ్యారు.

విద్యార్థులను మందలించాలే తప్ప కొట్టొద్దు

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 19 : విద్యార్థులను మందలించాలేతప్ప,కొట్టే హక్కు ఉపాధ్యాయులకు లేదని డీఈవో అశోక్‌కుమార్ అన్నారు. ఈ నెల 17న బూరుగడ్డ ప్రాథమిక పాఠశాల 2వ తరగతి విద్యార్థి మేడిగ ప్రేమ్ కుమార్‌ను హెచ్‌ఎం కాంతయ్య క్లాస్ తీవ్రంగా కొట్టిన ఘటనపై కలెక్టర్ వెంకటరావు ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థిని గాయపర్చిన హెచ్‌ఎం కాంతయ్యను విచారించామన్నారు. విద్యార్థులకు సానుకూలంగా పాఠాలు బోధించాలన్నారు. బెత్తాలతో దండించడం సరికాదన్నారు. ఘటనపై విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.


షోరూంను ప్రారంభిస్తున్న భాస్కర్‌మూర్తి

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 19 : వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని సోనోవిజన్ ఎండీ పొట్లూరి భాస్కర్‌మూర్తి అన్నారు. పట్టణంలోని సాగర్‌రోడ్‌లో సోనోవిజన్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానగరాలతో పోటీపడుతున్న మిర్యాలగూడ పట్టణంలో సోనోవిజన్ షోరూం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. నాణ్యతతో కూడి, విద్యుత్ ఆదా చేయడంతో పాటు పర్యావరణానికి హాని తలపెట్టని గృహోపకరణాలు అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో విక్రయాలు సాగించాలని, కస్టమర్ల సర్వీస్‌కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ ఉత్పత్తి సంస్థల మేనేజర్లు, షోరూం నిర్వాహకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ వైస్‌చైర్మన్‌గిరి ఎవరికో?

- ఎన్నిక కోసం 28న మునిసిపల్ ప్రత్యేక సమావేశం
- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- పోటీలో ఆరుగురు
- మంత్రి ఎవరి వైపు మొగ్గుచూపుతారో?

హుజూర్‌నగర్ మునిసిపల్ వైస్‌చైర్మన్‌ఎన్నికకు తేదీ ఖరారైంది. ఇందుకోసం ఈ నెల 28న ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి వైస్‌చైర్మన్ అభ్యర్థి ఎవరనే చర్చ మొదలు కాగా, అభ్యర్థి ఎంపిక వ్యవహారంపై ఉత్కంఠ నెలకొంది. పదవి కోసం ఆరుగురు పోటీపడుతుండటంతో ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నట్లు తెలిసింది. వీరంతా మంత్రి ఉత్తమ్‌తో చర్చించినట్లు తెలిసింది. ఆయన ఎవరివైపు మొగ్గుచూపుతారోనన్న చర్చ సాగుతోంది.

'ప్రజావాణి'కి హాజరుకాని అధికారులపై చర్యలు: కలెక్టర్


ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటరావు

సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 19 : ప్రజావాణికి విధిగా హాజరుకావాలని, గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డితో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించి, మాట్లాడారు. వేసవిలో తాగునీరు ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయాల్లో విద్యుత్ దుబారా కాకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని 77 కళాశాలలకు చెందిన 16,602 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా ఇందుకోసం 32 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 22 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పల్స్‌పోలియో కార్యక్రమంపై సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో మార్చి 3న చేపట్టే పల్స్‌పోలియో కార్యక్రమం కోసం జిల్లా వ్యాప్తంగా 774 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 92,965 మందికి పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణలు పూర్తి చేయాలి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణను పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటరావుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రతీ వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటరావు మాట్లాడు తూ జిల్లాలో ఎపిక్ కార్డులు 1,20,436 అప్‌లోడ్ కాగా 1,20,301 కార్డులు పంపిణీ చేశామన్నారు. ఆయా సమావేశాల్లో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్‌డీవో పీడీ మధుసూదనరాజు, డీఎఫ్‌వో సతీష్‌కుమార్, డీఎస్‌వో మోహన్‌బాబు, డీటీడీవో శంకర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం, డీఐవో డాక్టర్ పెండెం వెంకటరమణ, ఎఫ్‌డీవో రూపేందర్‌సింగ్, ఏవో సుదర్శన్‌రెడ్డి, డీఈసీ సభ్యులు లక్ష్మయ్య, శ్రీధర్, విద్యాశాఖ పర్యవేక్షకులు శ్రీనయ్య, ఆర్డీవోలు పాల్గొన్నారు.

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	Cinepolis సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30, 1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	పుష్ప 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాక్బూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC సుధ కమల - మహబూబాబాద్
SVC దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
SVC శ్రీ తిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - హుజూరాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
SVC విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేజమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
SVC వెంకటేశ్వర - ఆత్మకూర్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తిపాడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విజేత సినీప్లెక్స్ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యపేట
తిరుమల - సూర్యపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మైత్రి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
SVC శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మురళీ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్నూలు
కూడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ కాంప్లెక్స్ - దేవదుర్గ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోవు - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	TIVOLI టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | మహాలక్ష్మి 70 ఎంఎం -కొత్తపేట | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 నోవు - మల్లాపూర్	TIVOLI టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో


SRI VIJAYA FILMS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

జయశంకర్ వర్సిటీ వీసీ పదవికి గట్టి పోటీ!

» 28 మంది దరఖాస్తు.. వడపోత తర్వాత ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ పదవికి గట్టి పోటీ నెలకొంది. ఏకంగా 28 మంది దరఖాస్తు చేసినట్లు సమాచారం. వీసీ పోస్టు కోసం ఈ నెల రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తులకు సోమవారంతో గడువు ముగిసింది. 28 మంది దరఖాస్తు చేసినా.. ప్రధాన పోటీ నలుగురైదుగురి మధ్యే ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్సిటీలో పరిశోధన విభాగం డైరెక్టర్(డీఆర్)గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆర్. జగదీశ్వర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జగదీశ్వర్‌ది కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలం. ఐదేళ్ల డీఆర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో వీసీ రేసులో ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఎం.గోవర్ధన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి.. ముగ్గురి పేర్లతో షార్ట్‌లిస్టు తయారుచేసి సీఎంకు పంపించనుంది. చివరిగా వీసీ నియామకాన్ని గవర్నర్ ఫైనల్ చేస్తారు. మొత్తం మీద వర్సిటీ వీసీ నియామకం పారదర్శకంగా నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.








ట్రైకార్ సబ్సిడీ స్వాహా!

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.130 కోట్ల నిధులు కేటాయించగా.. అందులో రూ.40 కోట్లకు పైగా సబ్సిడీ నిధులు స్వాహా అయినట్టు సమాచారం. ఈ పథకం కింద.. గిరిజన సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్) ద్వారా ఒక్కొక్క యూనిట్‌కు రూ.10 లక్షల నుంచి రూ.40లక్షల దాకా ఇస్తారు. యూనిట్ ఏర్పాటుకు అయ్యే మొత్తంలో 10 శాతాన్ని.. లబ్ధిదారులు తమ వాటా ధనంగా తొలుత ఏదైనా జాతీయ బ్యాంకులో జమచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బ్యాంకులు రుణం రూపంలో ఇస్తాయి. రుణానికి అర్హులైన వ్యక్తులు లేదా జేఎల్ గ్రూపులు సమీప జాతీయ బ్యాంకులో ఖాతా తెరిచి, తమ వాటా 10 శాతం అందులో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత రెండుమూడు దశల్లో బ్యాంకు.. సదరు యూనిట్‌కు సామగ్రి అందించే సంస్థల పేరు మీద మాత్రమే చెక్కులు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ రాయితీ 60 శాతం. ఇదీ పథకం స్వరూపం. దీని కింద.. తెలంగాణలోని ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏల ద్వారా 2020-22లో సుమారు రూ.130కోట్లకు పైగా రుణాలు మంజూరు కాగా.. రూ.62 కోట్ల సబ్సిడీ నిధులు విడుదల చేసినట్లు సమాచారం.



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాల జేఎల్ గ్రూపు చెక్‌పై ఏటూరునాగారం ఐటీడీఏ పీవో సంతకం

పక్కదారి ఇలా..

నిబంధనల ప్రకారం.. బ్యాంకులు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఐటీడీఏ పీవోల ప్రత్యేక ఖాతాలకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తాయి. ఐటీడీఏ పీవోలు.. ఎంపికైన లబ్ధిదారుల ఖాతాకు సబ్సిడీని జమ చేయాలి. కానీ, బ్యాంకు ఇచ్చే 30శాతం రుణంతో సంబంధం లేకుండా కేవలం సబ్సిడీ డబ్బులతో యూనిట్లకు కావాల్సిన సామగ్రిని లబ్ధిదారులకు ఐటీడీఏ అధికారులే అంటగడుతున్నారు. చాలా చోట్ల పాత సామగ్రిని ఇచ్చి, లబ్ధిదారులతో సంతకాలు చేయించుకుని వెళ్తున్నారు. సరైన సామగ్రి లేక తర్వాత ఆ యూనిట్లు మూలనపడుతున్నాయి. ఉదాహరణకు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని కొత్తగూడలో శ్రీముసలమ్మ ట్రైబల్ జేఎల్ గ్రూపునకు దాల్ మిల్ యూనిట్ కోసం రూ.40లక్షలు మంజూరయ్యాయి. స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిచి తమ వాటాధనం 10 శాతం (రూ.4 లక్షలు) జమ చేశారు. నిబంధనల ప్రకారం దాల్ మిల్ యంత్రాల కొనుగోలు డబ్బులను బ్యాంకు ద్వారా చెల్లించాలి. కానీ, ఆ యంత్రాలను ఓ మధ్యవర్తి ద్వారా ఐటీడీఏ అధికారులే కొనుగోలు చేసి తూతూమంత్రంగా మిల్లును ఏర్పాటు చేశారు. సుమారు రూ.8 లక్షల వరకూ ఖర్చు చేసినట్టు లెక్కలు చూపారు. ట్రయల్ రన్ పేరుతో ఆ యూనిట్‌ను మూడు రోజులు నడిపించిన సభ్యులు.. ముడి సరుకులు లేకపోవటంతో పాటు ఇంకా రావాల్సిన ఇతర యంత్రాలు లేక మిల్లును మూసేశారు. నాలుగేళ్లుగా ఆ దాల్ మిల్ నడవటం లేదు. మిగతా సబ్సిడీ సొమ్ము ఏమైందో ఎవరికీ తెలియదు. కాగా, గ్రూపు వాటాధనంగా బ్యాంకులో ఉన్న రూ.4 లక్షల్లో రూ.2.50 లక్షలు యూనిట్ కోసం ఇచ్చిన బంగ్లా మరమ్మతుల కోసమని కాంట్రాక్టర్ రంజిత్‌కు ఐటీడీఏ ఏపీవో ఆదేశాలతో ఇచ్చినట్లు గ్రూపు సభ్యులు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇప్పటి వరకు ఆ డబ్బులు తిరిగివ్వలేదు. అలాగే.. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని పాల్వంచ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు శ్రీరాయకపోడు ట్రైబల్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎంఎస్ఎంఈ గ్రూపునకు కళాకృతుల తయారీ కోసం రూ.32.15 లక్షల రుణం మంజూరైంది. ఈ గ్రూపునకు సంబంధించిన 10శాతం వాటా ధనాన్ని (రూ.3.22 లక్షలు) బ్యాంకులో కాకుండా.. ఫోన్‌పే ద్వారా ఒక అధికారి తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నారు. భద్రాచలంలోని పాత ఎన్ఆర్‌సీ భవనంలో యూనిట్ ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఐటీడీఏ అధికారులు ఈ యూనిట్ ఖాతాలో రెండు విడతల్లో రూ.5.50లక్షలు జమ చేశారు. అందులో నుంచి భవన మరమ్మతులు, సున్నం కోసమని రూ.4.50లక్షలు వాడేసుకున్నారు. ఆ కాంట్రాక్టును కూడా.. సదరు అధికారి తన దగ్గరి బంధువుకే సమర్పించేసుకున్నారు. రూ.1.50లక్షలతో కొంత సామగ్రి తీసుకొచ్చి ఆ భవనంలో ఉంచారు. ఈ యూనిట్‌కు రావాల్సిన సబ్సిడీ రూ.19.29 లక్షలు. అయితే కేవలం రూ.6 లక్షలే లెక్క చూపిస్తున్నారు. మిగతా రూ.13.29లక్షల సబ్సిడీ ఎవరి ఖాతాలోకి వెళ్లిందనేది చర్చనీయాంశంగా మారింది. బ్యాంకుతో సంబంధం లేకుండా సబ్సిడీ నిధులను వాడటం నిబంధనలకు విరుద్ధం. శాఖ అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చినా పై అధికారుల దృష్టికి వెళ్లకుండా ఐటీడీఏ స్థాయిలోనే 'మేనేజ్' చేశారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కీలక పాత్ర పోషించినట్టు సమాచారం. ప్రస్తుతం ఆ కళాకృతుల తయారీ కేంద్రం కళతప్పింది.

మూడో ఉదాహరణ..

మహబూబాబాద్ జిల్లా గార్లలో శ్రీసారలమ్మ జేఎల్ గ్రూపునకు సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రానికి రూ.25లక్షల రుణం మంజూరైంది. గార్లలోని ఎస్‌బీఐలో ఖాతా తెరిచి తమ వాటాధనం రూ.2.50 లక్షలు జమచేశారు. ఇక్కడ బ్యాంకు లోన్ రూ.7.50 లక్షలతో సంబంధం లేకుండానే డీఆర్‌డీఏలో పని చేసే ఓ అధికారి ఐటీడీఏ అధికారులతో కలిసి యూనిట్ ప్రారంభిస్తున్నామని చెప్పి, రూ.5లక్షల సబ్సిడీని బ్యాంకు ఖాతాలో జమ చేయించారు. ఇందులో నుంచి రూ.3లక్షలు పి.శ్రీనివాస్ అనే వ్యక్తి ఖాతాకు బదిలీ అయ్యాయి. మిగతా రూ.2లక్షలు జేఎల్ గ్రూపు డ్రా చేసుకున్నట్టుగా బ్యాంకు రికార్డులున్నాయి. ఈ పథకం కింద ఖాతా తెరిచిన తరువాత యూనిట్‌కు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసిన కంపెనీకే పేమెంట్లు చేయాలి. వ్యక్తిగతంగా వాడుకోవడానికి వీలులేదు. అయితే పి.శ్రీనివాస్ ఎవరు.. ఆయనకు ఎందుకు జమ చేశారనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసమని రూ.3.80లక్షలు ఎన్‌పీడీసీఎల్‌కు డీడీ రూపంలో చెల్లించారు. బ్రిక్స్ యూనిట్ కోసం ప్రత్యేకంగా ఇంత పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎందుకనేది సమాధానం లేని ప్రశ్న. బయ్యారంలో కూడా సిమెంట్ ఇటుకల యూనిట్‌లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట, దమ్మపేటలో కొండరెడ్లకు మంజూరైన యూనిట్లు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లోని కోయలకు మంజూరైన యూనిట్లలో సబ్సిడీ వారికి తెలియకుండా గిరిజన సంక్షేమశాఖ అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశల, లింగాల, ములుగు మండలం జంగాలపల్లి, కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి, పొగులపల్లి గ్రామాల్లోని జేఎల్ గ్రూపులకు మంజూరైన నిధులూ దారి తప్పినట్టు తెలుస్తోంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా మూడేళ్లలో రూ.40కోట్లకు పైగా సబ్సిడీ నిధులు ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పక్కదారి పట్టించారని సమాచారం.

పీవోలకు చెక్ పవర్!

ప్రభుత్వ పథకాల కోసం ఏర్పాటు చేసుకునే లబ్ధిదారుల గ్రూపులో అధ్యక్ష, కార్యదర్శులకు చెక్‌పవర్ ఉంటుంది. ఆ ఇద్దరి పేరిటే బ్యాంకులో ఖాతా తెరుస్తారు. అయితే ఈ పథకంలో మాత్రం ఐటీడీఏ పీవోలు కూడా తమ పవర్ చూపిస్తున్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ పీవో.. లబ్ధిదారులతో పాటు తనకు కూడా చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు రాయడమే కాకుండా, చెక్కులపై సంతకాలు చేసేస్తున్నారు. దీంతో ఇతర ఐటీడీఏ పీవోలకు కూడా ఆశ పుట్టి జేఎల్ గ్రూపుల్లో తమకు కూడా జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు వ్రాసి సాధించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రూ.2.50లక్షలు తీసుకున్నరు



మేం పెట్టిన దాల్ మిల్ నాలుగేళ్లుగా మూత పడింది. బ్యాంకు నుంచి లోన్ ఇవ్వలేదు. సబ్సిడీ కూడా రాలేదు. మిషన్లు ఐటీడీఏ వాళ్లే ఇచ్చిండ్రు. మూడు రోజులు ట్రయల్ నడిపినం. ముడిసరుకు లేకపోవటంతో బంద్ జేసినం. మా వాటా కింద బ్యాంకుల జమ చేసిన రూ.5 లక్షల నుంచి కాంట్రాక్టర్ రంజిత్‌కు రూ.2.50 లక్షలు ఇచ్చినం. ఐటీడీఏ ఏపీవోతోపాటు మరో ఇద్దరు అధికారులు కాంట్రాక్టర్‌కు ఆ పైసలు ఇవ్వాలని చెప్పారు. మిల్ నడిపే రూమ్‌ను ఏదో రిపేర్ చేస్తామని తీసుకున్నారు. మళ్లీ ఇస్తామని చెప్పి నాలుగేళ్లవుతున్నా మా డబ్బులు ఇవ్వలేదు. సబ్సిడీ రావటం లేదు. దాల్ మిల్ నడవటం లేదు. మేం అన్ని రకాలుగా నష్టపోయాం.

- భూపతి శ్యామల,
కొత్తగూడ, జేఎల్ గ్రూపు అధ్యక్షురాలు

చక్రం తిప్పింది ఆయనే!

గిరిజన సంక్షేమశాఖ ప్రధాన కార్యాలయంలోని ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ మొత్తం దందాలో కీలక పాత్ర పోషించారని సమాచారం. ఆ 'లక్ష్మీ'పుత్రుడు తనకు తానే రాష్ట్రంలో ఈ మిషన్ మేనేజర్‌గా చెప్పుకొంటూ సబ్సిడీ నిధులను అవినీతి అధికారులకు 'ప్రసాదం'లా పంచారనే చర్చ గిరిజన శాఖలో జరుగుతోంది. శాఖలోని ప్రధాన అధికారుల నుంచి ఐటీడీఏలోని కింది స్థాయి అధికారి వరకూ అందరినీ ఆయన వాటాలతో మేనేజ్ చేస్తున్నట్టు సమాచారం. గత ప్రభుత్వ హయంలో గిరిజనశాఖ మంత్రి సమీప బంధువు కూడా ఒకరు ఈ సబ్సిడీ స్వాహాపర్వంలో కీలకంగా ఉన్నట్లుగా సమాచారం. ఈ అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ
హరికృష్ణ సస్పెన్షన్ ఉత్తర్వులు కొట్టివేత

» సస్పెన్షన్‌పై హైకోర్టుకు వెళ్లిన మాజీ ఓఎస్డీ
» కాంపిటెంట్ అథారిటీ జారీ చేయలేదంటూ సస్పెన్షన్ ఉత్తర్వుల కొట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): సస్పెన్షన్‌కు గురైన హకీంపేట స్పోర్ట్స్ పాఠశాల మాజీ ఓఎస్డీ టి.హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. కాంపిటెంట్ అథారిటీ మాత్రమే జారీ చేయాలంటూ ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులను ధర్మాసనం కొట్టివేసింది. హరికృష్ణపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విధుల్లోంచి తొలగిస్తూ అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వీసీ అండ్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఫిర్యాదు, విచారణ లేకుండా సస్పెండ్ చేయడం చెల్లదని, ఆధారాలు లేకపోయినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారని, ఈ ఉత్తర్వులు చెల్లవని హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ పశు సంవర్థక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులయ్యారని, 2020లో హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలకు ఓఎస్డీగా డిప్యూటేషన్‌పై వెళ్లారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు, కారణాలు లేకుండా, అధికార పరిధికి విరుద్ధంగా కేవలం ఆరోపణలు వచ్చాయని పేర్కొంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పిటిషనర్ డిప్యూటేషన్‌పై క్రీడా శాఖకు వెళ్లారని, సరైన కారణాలు, విషయ తీవ్రత ఉన్నా కాంపిటెంట్ అథారిటీ మాత్రమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగలరని వ్యాఖ్యానించింది. ఈ కేసులో పశు సంవర్థక శాఖ ముఖ్య కార్యదర్శి అపాయింటింగ్ అథారిటీ అని.. ఇప్పటి వరకు ఎలాంటి చార్జి మెమో జారీ చేయలేదని గుర్తు చేసింది. రాష్ట్ర పశుసంవర్థక శాఖ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నందున సదరు సస్పెన్షన్ ఉత్తర్వులను కొట్టి వేస్తున్నట్లు తుది తీర్పు జారీ చేసింది.

కుట్ర చేసి, ఇరికించి సస్పెండ్ చేశారు

» కవిత, శ్రీనివాస్ గౌడ్ స్వార్థానికి నన్ను బలి చేశారు
» మాజీ సీఎం పేషీలోని భూపాల్‌రెడ్డికి మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదని నాపై కుట్ర
» హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోని పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గలేదన్న కారణంగానే తనను కుట్రపూరితంగా ఇరికించి.. సస్పెండ్ చేశారని హకీంపేట క్రీడా పాఠశాల మాజీ ఓఎస్డీ హరికృష్ణ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజానిజాలను తెలుసుకోకుండా అహంకారంతో ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారని, పైవారి మన్ననల కోసం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తనను బలి చేశారని ఆరోపించారు. గత ఏడాది హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన ఒక ఘటనకు సంబంధించి తనపై నమోదైన కేసు విషయంలో ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని పేర్కొంటూ సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీట్ల కేటాయింపు విషయంలో గతంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఉన్న ఆంజనేయగౌడ్, ఆయన పీఏ (రిటైర్డ్) నర్సయ్య, శాట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తనను ఒత్తిడికి గురి చేశారని, అప్పటి సీఎం కేసీఆర్ పేషీలోని భూపాల్‌రెడ్డికి రోజూ మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదన్న కారణంగా అందరూ కలిసి తనను బలి పశువును చేశారని తెలిపారు. తనను సస్పెండ్ చేసిన రోజే ఆ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించారని, నిజానికి అది రాష్ట్రస్థాయి పోస్టు అని, దానిలో కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించకూడదన్న నిబంధనలు ఉన్నాయని వివరించారు. అయినా వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. విచారణ సమయంలో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ, శాట్స్ మేనేజర్‌లకు అడ్మినిస్ట్రేటివ్ స్వేచ్ఛను ఇచ్చి ఉంటే వారు సమగ్రమైన విచారణ జరిపే వారని, తద్వారా తనకు న్యాయం జరిగేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పైవాళ్లు ఏది చెబితే దానినే వేదం అన్నట్టుగా వ్యవహరించేవారని ఆరోపించారు. తనపై ఆరోపణ వచ్చిన రోజు ఉదయం 9 గంటలకే ప్రెస్‌మీట్ పెట్టి మరీ తనను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరిపైన అయినా ఫిర్యాదు కానీ అనుమానం కానీ వస్తే ముందు చర్యలు తీసుకుని, ఆ తరువాత విచారణ చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, అదే సరైన విధానమైతే.. ఇప్పుడు ఎవరైనా తప్పులు చేసినట్టు ప్రభుత్వం దృష్టికి వస్తే ముందుగా చర్యలు తీసుకుని, ఆ తర్వాత విచారణ చేయించాలని సీఎం రేవంత్‌ను కోరారు. తన కుటుంబ గౌరవ మర్యాదలను నాశనం చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరం ఒప్పందాలు బయటపెట్టాలన్న పిటిషనర్‌కు హైకోర్టు అక్షింతలు

» చట్టం, ప్రజా ప్రయోజన వ్యాజ్యం రూల్స్ చదువుకొని రావాలని చురకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఒప్పందాలు జరిగాయో వాటన్నిటినీ బయటపెట్టడంతోపాటు పూర్తి వివరాలను కోర్టు ఎదుట ఉంచాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు మీకు పిల్ రూల్స్ తెలుసా!? అని మండిపడింది. గత ఏడాది నవంబర్ 16న సికింద్రాబాద్‌కు చెందిన మధుగంటి విశ్వనాథ్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నందిత గుహ వాదనలు వినిపించడానికి సిద్ధమవగా ధర్మాసనం జోక్యం చేసుకుంది. "పిటిషనర్‌ను సీనియర్ న్యాయవాది అని పేర్కొన్నారు. హైకోర్టు గుర్తించకుండా సీనియర్ న్యాయవాది అని ఎలా సంబోధిస్తారు? చట్టం, ప్రొసీజర్ తెలియకుండానే ఇక్కడికి వచ్చారా? ఇలాంటి పిటిషన్లు ఎందుకు వేస్తారో తెలుసు. ఆ తర్వాత ఎక్కడెక్కడ చర్చలు జరుపుతారో తెలుసు. హైకోర్టు లైబ్రరీలో కూర్చొని పిల్ రూల్స్, చట్టం చదువుకోండి. ఆ తర్వాత ఈ అంశాలపై పిల్ వేయవచ్చా? లేదా? అనేది మీకే అర్థమవుతుంది. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు" అంటూ తలంటింది. పిటిషన్లో మార్పులు చేసి రావాలంటూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

గ్రామసభ కోరం రూల్స్ సవరణపై పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామసభ నిర్వహణకు ఉండాల్సిన 'కోరం' నిబంధనలు సవరిస్తూ జారీ చేసిన జీవో 54 చెల్లదని పేర్కొంటూ ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు దేవానాయక్ దీనిని దాఖలు చేశారు. గ్రామసభ నిర్వహణకు మూడో వంతు హాజరైతేనే కోరం ఉన్నట్లని, అందులో సగం ఎస్టీలు ఉండాలనే నిబంధనలను సవరించారని, ఇది పెసా చట్టంతోపాటు గిరిజన ప్రాంతాల్లోని ప్రజల హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ..
బీజేపీతో పొత్తు పెట్టుకోదు: బాల్క సుమన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, తమ పార్టీ అధినేత కేసీఆర్ సెక్యులర్ నాయకుడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తమ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, ఎవరినీ అడగలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఇతర నాయకులు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదనడం తగదని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు మీడియాకు లీక్ లిస్తున్నారని, పత్రికల్లో రాయిస్తున్నారని అన్నారు. 15 రోజుల్లో నలుగురు గురుకుల విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని, దీన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో సమస్యలే లేనట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించారు.

వైటీపీపీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నల్లగొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో తెలంగాణ సర్కారు నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీపీ) వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇందులో ప్రజల నుంచి సానుకూలత వస్తేనే ప్లాంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ అన్ని అనుమతులు జారీ చేస్తుందని, అప్పుడే ప్లాంట్ నుంచి అధికారికంగా విద్యుదుత్పత్తికి మార్గం సుగమమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇళ్లు కోల్పోయిన గిరిజనులకు వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొంతమందికి పరిహారాలు అందలేదని, వాటన్నింటినిపై తేల్చాలని నిలదీసేందుకు భూ నిర్వాసితులు సిద్ధమవుతున్నారు.

825 శాతం పెరిగిన ఆక్సిజన్ బెడ్స్

» దేశవ్యాప్తంగా సర్కారు ఆస్పత్రుల్లో ప్రస్తుతం 5.15 లక్షల బెడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య 825 శాతం పెరిగినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,15,345 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పడకల వివరాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. ఈ పడకలన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 62,458 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా 1,32,314 ఆక్సిజన్ బెడ్స్ మహారాష్ట్రలో ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఆ రాష్ట్రంలో 11,254 ఆక్సిజన్ బెడ్స్ ఉండేవి. 61,074 ఆక్సిజన్ బెడ్స్‌తో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్(42,221), గుజరాత్(40,708), పశ్చిమబెంగాల్(28,267), కర్ణాటక(27,707) రాజస్థాన్(20,116) నిలిచాయి. తెలంగాణలో 2020ఏప్రిల్ నాటికి సర్కారీ దవాఖానాల్లో 181 ఆక్సిజన్ పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 13,664కు పెరిగినట్లు కేంద్రం పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న ఆక్సిజన్ పడకల్లో 25.86 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో 1,33,289 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది.

టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

టీఎస్-పీఈసెట్- 2024 షెడ్యూల్‌ను శాత వాహన విశ్వవిద్యాలయం కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు గాను మార్చి 14 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆలస్యరుసుంతో మే 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ఖమ్మంలో చట్టవిరుద్ధంగా పోలీసుల ప్రవర్తన

» సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పోలీసులు గ్రామాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆరోపించారు. తమ పార్టీ కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యుడు గోపన్న, సభ్యులు ఎస్‌కే మదార్, కే సురేష్‌ను ఫిబ్రవరి 14న అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఫిబ్రవరి 16న మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని, వీరితోపాటు మరో 24 మందిపై సెక్షన్124-బి కింద కుట్ర కేసులు పెట్టారని విమర్శించారు. సీఎం జోక్యం చేసుకుని పోలీసు శాఖపై సమీక్ష చేయాలని కోరారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

● అర్వపల్లి నృసింహుని ఆలయంలో, హుజూర్‌నగర్‌లోని ఫణిగట్టు రామాలయంలో ఏర్పాట్లు పూర్తి ● ముస్తాబైన ఆలయాలు

అర్వపల్లి, హుజూర్‌నగర్, ఫిబ్రవరి 19: అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు, హుజూర్‌నగర్ పట్టణంలని ఫణిగిరి గట్టు వద్ద సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

● అర్వపల్లిలో కాకతీయుల కాలం నాటి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు నిర్వహించ డానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈనెల 20న తొళ్లక్కం ద్రావిడ పఠనం, 21న అధ్యయనో త్సవ పఠనం , 22న పరమ పదోత్సవం, 23న ధ్వజారో హణం, 24న కల్యాణం, 25న గరుడోత్సవం, 26న సధ్యాస రథో త్సవం, 27న చక్రతీర్థం పూర్ణాహుతి, 28న పొన్నోత్సవం, 29న హనుమంతుని సేవ, మార్చి 1న హంస వాహన సేవ, మార్చి 2న గజవాహనసేవ, 3న శేషవాహన సేవ, 4న దేవరాజసేవ, 5న పారువేట, 6న దొంగల తొపుర్చి 7న డోలోత్సవం, 8న వేముచేయుట నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలను 10 తరాల అర్చకులు వికానస సంప్రదాయ వంశపారపర్యంగా నిర్వహిస్తున్నారు.

శ్రీయోగనందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని రంగులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశామని ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీ నుంచి మార్చి 8వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



అర్వపల్లిలోని నృసింహుని ఆలయం, మూలవిరాట్టు

● హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రామాలయంలో అధ్యయ నోత్సవాలు నిర్వహించనున్నారు. 24వ తేదీ రాత్రి కల్యాణం నిర్వహించనున్నారు. ఈ నెల 20న మాఘశుద్ధ ఏకాదశి సందర్భంగా మంగళవారం రాత్రి 7 గంటల నుండి అధ్యయనోత్సవాలు నిర్వ హించనున్నారు.ఈ నెల 21న పల్లకి సేవలు, ద్రావిడ వేదపారాయణం, 22న పల్లకిసేవ, ద్రావిడ వేద ప్రబంధం, పరమపదోత్సవం, 23న పల్లకిసేవ శాత్తుముర్రై, అధ్యయనోత్సవాలు ముగించ నున్నారు. 23 రాత్రి స్వామివారిని రామాలయంలో పెళ్లి కుమారుని చేసి రాత్రికి పట్టణ పరిధి లోని ఫణిగిరి గట్టు వద్దకు తరలించడం, ధ్వజారోహణం, గరుడముద్ద కార్యక్రమం నిర్వహించనున్నారు. 24న తేదీ రాత్రి 12 గంటలకు స్వామివారికి ఎదు ర్కోళ్ల ఉత్సవం, కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు. స్వామి వారి కల్యాణం అనంతరం 25న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తా మని ఆయన తెలిపారు. 25న హోమం, బలిహరణ, సేవాకాలం, చక్రవరి, మంగళ శాసనాలు, దోపు ఉత్సవం నిర్వహించనున్నారు. 27న ఫణిగిరి గట్టు నుంచి కల్యాణమూర్తులను ఊరేగింపుగా వివిధ వాహనాలపై పట్ట ణంలోని రామాలయానికి తీసుకురానున్నారు. 28న దేవాలయంలో పవ ళింపుసేవ, హరికథాగానం, హరినామ సంకీర్తనలు ఉంటాయని ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.



హుజూర్‌నగర్‌లోని ఫణిగిరి రామాలయం, మూలవిరాట్టు

తెలుగు రాష్ట్రా స్థాయి ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫణిగిరి దేవాలయం వద్ద 25న తెలుగు రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పందేలు నిర్వహించనున్నారు. ఈ పందేలు 30ఏళ్లగా ఆనవాయితీగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు కర్ణా టక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గిత్తలను రైతులు తీసుకు రాను న్నారు. 24వ తేదీ రాత్రి లైటింగ్ ప్రభలు ఏర్పాటుతో ఏపీ నుంచి డ్యాన్సర్లతో నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రి, ఎమ్మెల్యేకి ఆహ్వానం

బ్రహ్మోత్సవాలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆహ్వానించినట్లు ఈవో తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో కల్యాణ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.

● అర్వపల్లి మండల కేంద్రంలోని యోగనందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 20 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఆహ్వాన పత్రికను దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సత్యం, రత్నం లక్ష్మాజీ, సోమయ్య, శంకర్, పాలెల్లి సురేష్ పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి



పృథ్వీ (ఫైల్)

నూతనకల్, ఫిబ్రవరి 19: బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో యువకుడు మృతిచెందాడు. ఎస్‌ఐ జూకూరి సైదులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పృథ్వీ(17), తన స్నేహితుడు సంతోష్ బైక్‌పై సోమ వారం నూతనకల్ మండలకేంద్రానికి వచ్చారు. అక్కడి నుంచి దంతాల పల్లి వైపు వెళ్తూ ముందు వెళ్తున్న బైక్‌ను క్రాస్ చేసే క్రమంలో అదుపు తప్పి తహసీల్దార్ కార్యాలయ సమీపంలో కుడి వైపు వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. వెనుక కూర్చున్న పృథ్వీ ఎగిరి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. బైక్ నడుపుతున్న సంతోష్‌కు గాయాల య్యాయి. ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో పృథ్వీ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పృథ్వీ తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారు బోల్తా: మహిళ దుర్మరణం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 19: మండలంలోని దోరకుంట గ్రామ శివా రులో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహి ళ మృతిచెందింది. రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ కేఎల్ యూనివర్సిటీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సోమాలా ల్, ఆయన సతీమణి రమాదేవి(38), కుమార్తె సాయివర్షిత కలిసి కారులో రెండు రోజుల క్రితం ఓ ఫంక్షన్‌ను హాజరయ్యేందుకు మంచి ర్యాల పట్టణానికి వెళ్లారు. మంచిర్యాల నుంచి తిరిగి వస్తుండగా సోమ వారం తెల్లవారుజామున కోదాడ మండలంలోని దోరకుంట సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో వీరు ప్రయణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ఉన్న సోమాలాల్ సతీమణి రమాదేవి తీవ్రంగా గాయపడింది. ఆమెను 108 అంబులెన్సులో కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. విజయ వాడలో చికిత్సపొందుతూ ఆమెమృతిచెందిందని ఎస్‌ఐ తెలిపారు. సా యివర్షితకు స్వల్ప గాయాలయ్యాయి. సోమాలాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

నాగారం, ఫిబ్రవరి 19: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలోని ఫణిగిరి స్టేజీ సమీపంలో సోమవారం జరిగింది. ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన చిర్రబోయిన నరేష్ బైక్‌పై నాగారం మండల కేంద్రానికి వచ్చి తిరిగి తిరుమలగిరికి వెళుతున్నాడు. మార్గమధ్యలో సుర్యాపేట-జనగాం రహదారిపై ఫణిగిరి స్టేజీ సమీపంలో ముందుగా వెళ్తున్న ట్రాలీ ఆటో ఆకస్మాత్తుగా ఆగడంతో వెనుక నుంచి నరేష్ బైక్ ఢీకొనడంతో రోడ్డుపై కిందపడడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సుర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రమా దానికి కారణమైన ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి రూ. 1లక్ష విరాళం

అర్వపల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని శ్రీయోగనంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల కోసం రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు దరూరి యోగానందాచార్యులు, చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మోరపాక సత్యం, నర్సింగ్ శ్రీనివాస్, మహేందర్, సిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

కోదాడ, ఫిబ్రవరి 19: పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయ 21వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రామ్మూర్తినగర్‌లో ఉన్న పురాతన బావి వద్ద స్నానాలు చేయించి ఆరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కందిబండ మోహన్‌రావు, రావెళ్ల కృష్ణారావు, అమృతరెడ్డి, గడ్డం వెంకటసూర్యరెడ్డి, చెల్లా రామ్మూర్తి, కొక్కు లక్ష్మీనారాయణ, నాగయ్య, రామనర్సింహారావుపాల్గొన్నారు.

కోదాడ టౌన్: పట్టణంలో విజయ గణపతి దేవాలయం 19వార్షికోత్సవం సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏ.శ్రీనివాసరావు, చలపతి, శివ, వంగ వీటి లక్ష్మణరావు, వంగవీటి రామారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి బీజేపీ యాత్రను విజయవంతం చేయాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 19: నియోజకవర్గంలో ఈనెల 21న జరిగే బీజేపీ యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా కోరారు. ఈ మేరకు యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం తుంగతుర్తిలో ఆవిష్కరించి మాట్లాడారు.ఈ యాత్రలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిష న్‌రెడ్డి, ఈటెల రాజేందర్, సంకినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొంటారన్నారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య అంబటి రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

బాల్యం నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 19: విద్యార్థులు బాల్యం నుంచే శ్రద్ధగా చదవడంతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున కోరారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన పరేడ్‌లో ప్రధానమంత్రి, రాష్ట్రపతికి గార్డ్ ఆఫ్ హానర్‌గా కోదాడకు చెందిన న్యాయవాది తూములూరి సీతా రామరాజు, మంజుల దంపతుల కుమారుడు ఎన్‌సీసీ క్యాడెడ్ హర్షిత్ సాయి పాల్గొ న్నాడు. సోమవారం పట్టణంలో కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హర్షిత్‌సా యిని అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో గాలి శ్రీనివాస్‌నాయుడు, శరత్‌బా బు, శరత్‌బాబు, సీతారామరాజు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

'మన ఊరు - మన బడి' పనులు పూర్తి చేయాలి

తిరుమలగిరి రూరల్, ఫిబ్రవరి 19: 'మన ఊరు- మన బడి' పనులను ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలని తొండ గ్రామాభ్యుదయ కమిటీ సభ్యులు కోరారు. సోమ వారం తొండ గ్రామంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు - మన బడి' పనులను పరిశీలించి మాట్లాడారు. కాంట్రాక్టర్ అలసత్వంతో పనులు ఆగినం దున పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నీరటి ప్రవీణ్, వేల్పుకొండ యాదగిరి, ఎల్లంల బాలరాజు, ముత్తయ్య పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి అధికారుల స్వాగతం

మోతె, ఫిబ్రవరి 19: రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రె డ్డిని సోమవారం మోతె మండలం మామిళ్లగూడెం(సింగరేణిపల్లి) టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం మేడారం జాతరకు వెళ్లారు.ా ఆయనకు సూర్యాపేట ఆర్డీవో కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ సూరయ్య, ఆర్‌ఐ. అజయ్, మన్సూర్‌అలీ స్వాగతం పలికారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న రెండో ఏఎ న్‌ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో రెండో ఏఎన్ఎంల జిల్లా కమిటీ సమావేశం గోపమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో రాధ, మమత, జయప్రద, గీత, కవిత,పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 19: వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాల యంలో నిర్వహించిన సామిల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అను బంధం)సమావేశంలో ఆయన మాట్లాడారు. తనంతరం సామిల్ వర్కర్స్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగెళ్ల రాములు, కార్యదర్శిగా వాంకుడోతు శ్రీను, ఉపాధ్యక్షుడిగా కొరివి పిచ్చయ్య, సహాయ కార్యదర్శిగా పి.రాంబ్రహ్మం, కోశాధి కారిగా బానోతు బాబుతో పాటు కమిటీ సభ్యులుగా 10మందిని ఎన్నుకున్నారు.

28న మునిసిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక

● పదవి కోసం పలువురు కౌన్సిలర్ల ప్రయత్నాలు

● కీలకం కానున్న మంత్రి ఉత్తమ్ నిర్ణయం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 19: హుజూర్‌నగర్ మునిసిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సీ.పార్థసారథి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 28న ఉదయం 11గంటలకు మునిసిపల్ కార్యా లయంలో వైస్‌చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. జనవరి 24వ తేదీన మునిపిల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై కౌన్సిలర్లు పెట్టిన అవి శ్వాసం నెగ్గింది. దీంతో ఆయన పదవి కోల్పోయారు. ఈ నెల 28న కొత్త వైస్‌చైర్మన్‌ను ఎన్నుకో నున్నారు. వైస్‌చైర్మన్ పదవి కోసం సంపత్ రెడ్డి, కస్తాల శ్రావణ్‌కుమార్ పట్టుపడుతుండగా, సతీష్, గాయత్రిభా స్కర్, శంభయ్య, గురవయ్యగౌడ్ కూడా ఆశిస్తున్నారు. వైస్‌చైర్మన్ ఎంపికపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయం కీలకంగా మారనుంది. అవిశ్వాస తీర్మానం సందర్భంగా గత నెల 22వ తేదీన 20 మంది కౌన్సి లర్లు శిబిరానికి వెళ్లి 24న ఎన్నిక రోజు వచ్చి అవిశ్వాసానికి అనుకూ లంగా ఓటు వేశారు. శిబిరానికి వెళ్లిన సందర్భంలోనూ ఏకాభిప్రాయ ప్రయత్నాలు ఫలించలేదు. కౌన్సిలర్లలో అత్యధికులు ఒక పేరు సూచి స్తుండగా, మరోవ్యక్తి తనకు ఖచ్చితంగా పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ నుంచే గెలిచిన వారికే పదవి ఇవ్వాలని కొందరు కోరుతుండగా, మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో యువకులకు, బీసీ లకు, రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరుతుండడం గమనార్హం. వైస్‌చైర్మన్ ఇవ్వకపోతే వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో పదవు లపై హామీ తీసుకోవాలని కొందరు కౌన్సిలర్లు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు ముగ్గురు మినహా మిగిలిన కౌన్సిలర్లందరూ వైస్‌చై ర్మన్ అభ్యర్థి ఎంపికపై మంత్రికి తమ అభిప్రాయం చెప్పినట్లు తెలి సింది. హుజూర్‌నగర్ మునిసిపాలిటీలో మొత్తం 28 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్(20), కాంగ్రెస్(7), సీపీఎం(1) సీట్లు గెలుచుకు న్నాయి. ప్రస్తుతం ఆ బలాబలాలు పూర్తిగా మారి పోయాయి. బీఆర్‌ఎస్(6), కాంగ్రెస్(21), సీపీఎం(1)గా ఉన్నాయి.

గంజాయి రవాణపై ఉక్కుపాదం: ఎస్పీ

గరిడేపల్లి, ఫిబ్రవరి 19: జిల్లాలో గంజాయి రవాణ చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్పీ ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం రాత్రి గరిడేపల్లి పోలీసుస్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ . జిల్లాకు రాష్ట్ర సరిహద్దులో ఉన్నందున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. దొంగతనాలను నివారించడానికి గస్తీని పెంచామన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సీఐ చరమందరా జు, గరిడేపల్లి, నేరేడుచర్ల ఎస్‌ఐలు ఈట సైదులు, రవీందర్ నాయక్, ఏఎస్‌ఐ రాములునాయక్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో అరవింద ధ్యాన మందిర 52వ ఉత్సవాలలో భాగంగా మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలిండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. . అనంతరం బెంగుళూరు, ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్‌ను తిలకించారు. కార్యక్రమంలో క్రీడ ల నిర్వహణ కార్యదర్శి సుందరి నాగేశ్వరరావు, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల కబడ్డి అసోషియేషన్ అధ్యక్షులు భూలోకరావు, రాంచందర్, ఎంపీటీసీ స్రవంతి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిగా లత



సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 19: జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిగా కె.లత బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

తుంగతుర్తి, చిలుకూరు, ఫిబ్రవరి 19: తుంగతుర్తి తహసీల్దార్‌గా చామల రమణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రమణా రెడ్డి తిరుమలగిరిలో పనిచేస్తూ బదిలీపై తుంగతుర్తికి వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన యాదగిరిరెడ్డి మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు.



రమణారెడ్డి



ధ్రువకుమార్

● చిలుకూరు తహసీల్దార్‌కు ధ్రువకుమార్ బాధ్యతలు స్వీక రించారు. జనగామ జిల్లాలో తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఆత్మహత్యలపై విచారణ చేయించాలి

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 19: ఎస్సీ సాంఘీక సంక్షేమ గురు కుల పాఠశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థినులు వైష్ణవి, అస్మిత చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలలో విద్యార్థులకు కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటుచేయాలన్నారు.. తక్షణ సాయంగా ఒక్కో విద్యా ర్థిని కుటుం బానికి ప్రభుత్వం ఉద్యోగం, రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ నందిని, జయంతి, అఖిల పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

నేరేడుచర్ల, మఠంపల్లి, ఫిబ్రవరి 19: సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. గ్రామాల్లో ఇప్ప టికే 30శాతం చెరువులు పూర్తిగా ఎండిపోయాయని, బోర్లు అడుగం టాయన్నారు. వేల రూపాయలు పెట్టుబడితో రైతులు రబీలో సాగు చేసి వరి పైర్లు నిలువునా ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. విడ తల వారిగా నీటిని విడుదల చేస్తే ఆయకట్టులో సాగు చేసిన పంట లను కాపాడుకోవచ్చన్నారు. చెరువులను నింపి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలన్నారు. ఎడమ కాల్వకు ప్రభుత్వం నీరు విడుదలచేయనట్లయితే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమ న్నారు. సమావేశంలో నాయకులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీని వాసరెడ్డి, రావుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

● రైతులు, ప్రజలకు సీపీఐ అండగా ఉండి నిరంతరం పోరా టాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజనాయుడు కోరారు. సోమవారం మఠంపల్లి మండల కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధర లను పెంచి పేదలపై పెనుభారం మోపాయన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాలశ్రీనివాస్, మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య శంకర్, సైదానాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సూర్యాపేట అర్బన్, భానుపురి ఫిబ్రవరి 19: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు ఆర్.సీతారా మయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థి నులకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, అరుణకుమారి సహకారంతో రూ.15వేల విలువైన 115డిక్షనరీలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బి.రాంబాబు, టి.లక్ష్మీకాంతరెడ్డి, దండ శ్యాంసుందర్‌రెడ్డి, కె.సురేందర్‌రెడ్డి, దీప పాల్గొన్నారు.

డ్రామా పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులకు ప్రథమ స్థానం

తిరుమలగిరి, ఫిబ్రవరి 19: ఎల్‌టా ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ స్థాయిలో నిర్వహించిన డ్రామా పోటీల్లో తిరుమలగిరి కేజీబీవీ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. పాఠశాల నుంచి అనూష, మనీష, శ్రుతి, శివాని, భవ్యశ్రీ ఉత్తమ కనబరిచి ప్రథమ స్థానం నల్లగొండలో బహుమతులు అందుకున్నారని ఎస్‌వో సుస్మిత తెలిపారు. ఈ విద్యార్థి నులు ఈనెల 26న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తి అరెస్టు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 19: రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ ఎ స్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రితం మం డలంలోని దోరకుంట గ్రామపంచాయతీలోని నెమలిపురి కాలనీలోని ఓ ఇంట్లో 150క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటిపై దాడిచేసి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న తమ్మర గ్రామానికి సు ల్తాని రాంబాబుతో పాటు మీరావలి, గోపి, సికిందర్ భాగస్వాములుగా ఉన్నారని ఎస్‌ఐ తెలిపారు. రాంబాబును అదుపులోకి తీసుకుని కోదాడ మునిసిఫ్ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆక్రమణల నుంచి చెరువును కాపాడాలి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19: ఆక్రమణల నుంచి నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామ ఊర చెరువును కాపాడాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూరి భార్గవ్‌సైదులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అంద జేశారు. ఆక్రమణతో నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు చేయించాలి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19: మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి బోర్లు మరమ్మతుకు గురైనందున నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని, ఈ బోర్లకు వెంటనే మరమ్మతు చేయించాలి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో సోమ సుందర్‌రెడ్డిని సోమవారం కలిసి సమస్యను విన్నవించారు.

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి


హుజూర్‌నగర్, ఫిబ్రవరి 19: మహిళలు స్వయంశక్తితో ఎదగాలని మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి కోరారు. సోమవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లా డారు. వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐక్యత మహాసభలను విజయవంతం చేయాలి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 19: ఖమ్మంలో మార్చి 3, 4, 5 తేదీలో నిర్వ హించే మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ఐక్యత మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు కార్యక్రమంలో వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, నాగయ్య, పాల్గొన్నారు.

నేడు టీయూడబ్ల్యూజే జిల్లా సర్వసభ్య సమావేశం

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 19: తుంగతుర్తిలో మంగళవారం నిర్వ హించే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజ యవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీని వాస్‌రావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మిక్కిలినేని శ్రీనివాసరావు కోరారు. సూర్యాపేటలో ఆ సంఘ కార్యాలయంలో వారు మాట్లాడారు.



సూర్యాపేట అర్బన్: పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో ఉన్న సృజ నాత్మకత పెరుగుతుందని న్యూమిలీనియం హైస్కూల్ కర స్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సమత హిందీ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన న్యూమిలీనియం విద్యార్థులఉ అభినందించి మాట్లాడారు.

● వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కేసీజీఎఫ్ సిరికొండ రవీందర్, కరుణ వివాహ వార్షికోత్సవం జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

హుజూర్‌నగర్, నేరేడుచర్ల: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో మాతరం యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు.

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో సోమవారం లక్ష్మీనృసింహుని నిత్య కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంజేశారు

● మట్టపల్లి. క్షేత్రంలో కిరాణా, జనరల్, ఫ్యాన్సీ సామగ్రి విక్రయించడానికి, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు కోసం మంగళవారంబహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో నవీన్ తెలిపారు.

నేరేడుచర్ల: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నేరేడుచ ర్లలో తొలగించిన అంబేడ్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కోరారు. మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిం చిన అశోక్‌రెడ్డిని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. అనంతరం ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సైదులు, వెంకన్న, కార్తీక్, పాల్గొన్నారు.

● శివరాత్రి ఉత్సవాల సందర్భంగా నేరేడు చర్లలోని సోమప్ప దేవాలయంలో లడ్డు పులిహోర ప్రసాదాల విక్రయం, కొబ్బరికాయల విక్రయం, పార్కింగ్ నిర్వహణ కోసం ఈ నెల 20వ వేలం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ మేనేజర్ కొంక పాక మృత్యుంజయశాస్త్రి, శ్రీనివాసశాస్త్రి తెలిపారు.

● నేరేడుచర్ల మండలంలోని మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహా రాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు అందజేశారు

మేళ్లచెర్వు: చింతలపాలెం మండలంలోని బుగ్గమాదారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎస్‌ఆర్ నిధులు రూ.1.50లక్షలతో జువ్వారి సిమెంట్ సంస్థ నిర్మించిన ఈ టాయిలెట్స్‌ను ఆ పరిశ్రమ హెచ్‌ఆర్ హెడ్ పద్మసింగ్‌పాటిల్ అన్నారుప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కె.పాపారావు, ఉగేంద్రపిళ్లై పాల్గొన్నారు.

కోదాడ టౌన్: కోదాడ ట్రాఫిక్ ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన మల్లేష్‌ని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, ఏపూరి సత్యరాజుపాల్గొన్నారు.

కోదాడ టౌన్: మార్కులే ప్రధానంగా విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. కోదాడలోని పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు.

కోదాడ రూరల్: బీజేపీ సత్తుపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి కనగాల వెంకట రామయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు నూనె సులోచన, కనగాల నారాయణ అన్నారు. కోదాడ మండంలోని తమ్మర బండపాలెంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త, బీజేపీ నాయకుడు కోమటి కృష్ణయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు, రాధాకృష్ణ, డీసీసీబీ మాజీ చైర్మ న్ ముత్తవరపు పాండురంగారావు, రంగాచార్యులు, పాల్గొన్నారు.

చిలుకూరు: నిబంధనల మేరకే పదో తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ చేస్తున్నట్లు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం కరు ణాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పదో తరగతి ఇంటర్నల్ మార్కులను పరిశీలించి మాట్లాడారు.

అర్వపల్లి: విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలని షీటీమ్ సభ్యులు కోరారు. సోమవారం అర్వపల్లి-నాగారం కేజీబీవీల్లో బాలికల భద్రత-రక్షణ అంశంపై పోలీస్ కళాబృందం, షీటీం సభ్యులు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మహేందర్‌నాథ్ పాల్గొన్నారు.

నూతనకల్: మండలంలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన బదావత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యును ఎమ్మెల్యే సామేల్ పరామర్శించి రూ.5వేలు అందజేశారు.

●నూతనకల్ ఎంపీడీవో సునీతను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, ఎర్రపహాడ్, ఎంపీ టీసీ జి.రజిత సన్మానించారు. కార్యక్రమంలో ఏఈ లావణ్యపాల్గొన్నారు

.తిరుమలగిరి: ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా ఎంపికైన సంకెపల్లి సుధీర్‌రెడ్డిని తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్ కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో సంకెపల్లి కొండల్‌రెడ్డి, చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శాతవాహనరావు, రాజి రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, ఖలీల్, సుదాకర్, విన్సెంట్ పాల్గొన్నారు.

● ఉపాధ్యాయ ఉద్యమ నేత ఊసా సాంబశివరావు ఆశయ సాధనకు కృషిచేయాలని సామాజిక మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య కోరారు. ఊసా జయంతి సందర్భంగా తిరుమలగిరి మునిసి పాలిటీ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో భిక్షం, సోమన్న పాల్గొన్నారు.